
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రాజన్న సిరిసిల్ల
జిల్లా వార్తలు
మంగళవారం 6 ఫిబ్రవరి 2024



సీఎంఆర్ లక్ష్యం మిగిలే ఉంది



- లక్ష్యానికి చివరి దశలో..
- జనవరి 31తో ముగిసిన గడువు
- ఇప్పటికే పలు మార్లు పొడిగింపు
- సీఎంఆర్ పూర్తి చేయని మిల్లులపై ప్రభుత్వం సీరియస్

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

నిర్దేశించిన గడువులోగా కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ఇవ్వని రైస్‌మిల్లుల యజమానులపై పౌర సరఫరాల శాఖ సీరియస్‌గా ఉంది. ఐకేపీ కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని ప్రభుత్వం రైస్‌మిల్లులకు కేటాయిస్తుంది. మిల్లర్లు ధాన్యాన్ని మరపట్టి బియ్యంగా మార్చి ప్రభుత్వ గడువులోగా సీఎమ్మార్‌ను ఇవ్వాలి. కానీ కొందరు మిల్లర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టమవుతోంది. సీఎంఆర్ రికవరీ కోసం పలు మార్లు గడువును పొడిగిస్తూ వచ్చిన పౌరసరఫరాల శాఖ జనవరి 31తో ముగించింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 87 రైస్‌మిల్లులు ఉన్నాయి. వాటి ద్వారా 2022-23 సంవత్సరానికి సంబంధించి ఖరీఫ్ సంబంధించిన బియ్యాన్ని పౌరసరఫరాల శాఖకు అందించాల్సి ఉంటుంది. గత ప్రభుత్వం హయాంలో అధికారుల ఉదాసీనతతోనే మిల్లర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించారనే విమర్శలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో గత నెలలో సీఎంఆర్ పూర్తి చేసే దిశగా అధికారులు కఠినంగా వ్యవహరించడంతో జిల్లాలో దాదాపు లక్ష్యం చివరి దశకు వచ్చి నిలిచిపోయింది. జిల్లాలో 96 శాతం కస్టమ్ మిల్లింగ్‌ను పూర్తి చేశారు.

ధాన్యం టెండర్‌కు కసరత్తు

జిల్లాలో 2022-23 యాసంగి సీజన్‌కు సంబంధించి 2.18 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందులో ఇప్పటికే మిల్లుల నుంచి లేవీ కింద బాయిల్డ్ రైస్ 42,205 మెట్రిక్ టన్నులు, రా రైస్ 60,376 మెట్రిక్ టన్నుల ధాన్యం పెండింగ్‌లో ఉంది. ప్రభుత్వం యాసంగికి సంబంధించిన ధాన్యాన్ని నేరుగా అమ్మడానికి టెండర్ ప్రక్రియ పూర్తి చేసింది. జిల్లాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ ఉన్నట్లుగా అంచనాలు వేసింది. జిల్లాలో ఉమ మహేశ్వర మిల్లులో 1583 మెట్రిక్ టన్నులు, రాఘవేంద్రలో 768 మెట్రిక్ టన్నులు, రామలక్ష్మీ మిల్లు 1237, విశ్వసాయి మిల్లు 514, ఉమమహేశ్వర కొలనూర్ 512, తేజ మిల్లు 1663, లక్ష్మీ మిల్లు 137, విజయ లక్ష్మీ దుమాల 875, వినాయక మిల్లు 1772, రాధాకృష్ణ మిల్లు 1100, కనకదుర్గ మిల్లు 599, రాజరాజేశ్వర మిల్లు 5497, బాలాజి మిల్లు 711, లక్ష్మీగణపతి 1217, అంజనేయ మిల్లు 256, మహాలింగేశ్వర 1319, కల్కి మిల్లు 1581, భక్తాంజనేయ 1123, కనకదుర్గ రగుడు 1419, శ్రీరామ ఇండస్ట్రీస్ 366, హనుమాన్ గంభీరావుపేట 869, సాయి ఎంఆర్ఎం 625, శివశక్తి 697, లక్ష్మీ సరస్వతీ 256, భజరంగ్ 256, గోపాలకృష్ణ 341, శ్రీలక్ష్మీనారాయణ 1657, అన్నపూర్ణ 2235, శివ మిల్లు 1026, అన్నపూర్ణ కోనాయపల్లి 256, వరలక్ష్మీ 896, వెంకటేశ్వర ధర్మారం 1081, తిరుమల మిల్లు 685, సాయి శివ 828, వెంకటేశ్వర 2143, మహాలక్ష్మీ కోలనూర్ 1791, రాజరాజేశ్వర 1066, శ్రీ విజయలక్ష్మీ రేపాక 686, హరిహర సిద్ద మిల్లు 524, లక్ష్మీ వెంకటరమణ 573, సీతా రామాంజనేయ 580, మహాబల 337, సప్తగిరి 1378, వెంకటేశ్వర రగుడు 853, హరిహర వేములవాడ 1663, రుద్రశివ మిల్లు 2966,



రుద్రంగి మిల్లు 512, విజయలక్ష్మీ వెంకట్రావుపల్లె 256, ధనశ్రీ 426, రాజరాజేశ్వర 1882, వెంకటేశ్వర బండలింగంపల్లి 2044, మల్లికార్జున 470, పరమేశ్వరీ తంగళ్లపల్లి 545, మణికంఠ 1484, మారుతి మిల్లు 1422, సీబీఎం మిలు 1772, శ్రీనివాస 961, బాలాజీ 665, సాయి మిల్లు 135, శ్రీలలితా పరమేశ్వరీ 475, శ్రీమహాలక్ష్మీ మర్రిపల్లి 707, సస్యలక్ష్మీ 768, శ్రీమన్నారాయణ 1010, శ్రీనివాస మోడ్రన్ మిల్లు 1119, సత్యనారాయణ మిల్లు 1665, మహేశ్వరి రగుడ 948, అభయాంజనేయ 1155, వీరాంజనేయ 529, ధనలక్ష్మీ 939, వీరహనుమాన్ 976, వాయుపుత్ర 906, సప్తగిరి 602, వెంకటేశ్వర 1485, అంబటి మిల్లు 1747, లక్ష్మీనారాయణ లింగన్నపేట 2217, గురు రాఘవేంద్ర 907, సరస్వతి 501, శ్రీసాయి 3927, నుషహాస్ 688, కనకదుర్గ కనపర్తి 2165, నవభారత్ రగుడు 640, అయ్యప్ప కొలనూర్ 2326, అంజనీ పుత్ర 221, మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలు ఉన్నాయి. దీనికి సంబంధించి ధాన్యాన్ని నేరుగా టెండర్ వేయనుంది.

పెండింగ్‌లో 6021 మెట్రిక్ టన్నుల బియ్యం

జిల్లాలో పౌరసరఫరాల అధికారులు గడువులోగా కస్టమ్ మిల్లింగ్ రైస్ లక్ష్యాన్ని పూర్తి చేయలేకపోయారు. ప్రభుత్వం మిల్లర్లకు క్వింటాల్ ధాన్యం ఇస్తే మిల్లర్లు మరాడించి 67 కిలోల బియ్యాన్ని ఎఫ్‌సీఐకు లేవీ రూపంలో పెట్టాల్సి ఉంటుంది. మిల్లర్లు ధాన్యాన్ని నేరుగా అమ్ముకోవడంతోనే కస్టమ్ మిల్లింగ్ రైస్ అందించడంలో జాప్యం జరిగినట్లుగా భావిస్తున్నారు. ప్రస్తుతం గడువు ముగిసే సరికి రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇంకా 6021 మెట్రిక్ టన్నుల ధాన్యం మిగిలిపోయింది. 2022 - 23 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జిల్లాలోని 87 రైస్‌మిల్లుల ద్వారా సీఎంఆర్ రైస్ కోసం 2,18,420 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించిన పౌరసరఫరాల శాఖ మిల్లర్లకు అప్పగించారు. ధాన్యానికి సంబంధించిన 1,47,282 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని అందించాల్సి ఉంది. జనవరి 31 గడువు పూర్తయ్యే సరికి సీఎంఆర్ పెండింగ్ 6021 మెట్రిక్ టన్నులు ఇవ్వాల్సి ఉంది. బాయిల్డ్ రైస్ 1581 మెట్రిక్ టన్నులు, రా రైస్ 3542 మెట్రిక్ టన్నుల ధాన్యం ఎఫ్‌సీఐకు అందించాల్సి ఉంది. సీఎస్‌సీకి 346 మెట్రిక్ టన్నులు ధాన్యం పెండింగ్‌లో ఉంది. మరికొంత గడువు పెంచితే లక్ష్యం పూర్తవుతుందని అధికారులు భావిస్తున్నారు. నిర్దేశించిన లక్ష్యం పూర్తి చేయని మిల్లర్లపై కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

మైనర్ డ్రైవింగ్ నేరం

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 5: మైనర్ డ్రైవింగ్ చట్ట ప్రకారం నేరమని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మాట్లాడారు. మైనర్ డ్రైవింగ్‌పై తీసుకునేచర్యలను వివరించారు. మైనర్ డ్రైవింగ్ చేసే వారిపై, మైనర్‌లకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులపై, వాహన యజమానులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. ఇందుకు జిల్లా వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు తెలియని మైనర్‌లకు వాహనాలు ఇవ్వవద్దన్నారు. జిల్లాలోని కళాశాలలు, పాఠశాలల్లో రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

విద్యార్థులు పఠనాసక్తిని పెంపొందించుకోవాలి



పుస్తకాలను అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

కోనరావుపేట, జనవరి 5:విద్యార్థులు పఠనాసక్తిని పెంపొందించుకోవాలని డీపీఆర్వో మామిండ్ల దశరథం అన్నారు. కోనరావుపేట మండలం కొలనూరు ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు కోసం 1995-96 ఏడో తరగతి బ్యాచ్ విద్యార్థులు సోమవారం పుస్తకాలు అందజేశారు. అనంతరం పదోతరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పుస్తక పఠనంతో మేధాశక్తి పెరుగుతుందన్నారు. పూర్వ విద్యార్థులు గ్రంథాలయ ఏర్పాటుకు పుస్తకాలు అందజేయడంఅభినందనీయమన్నారు. మాజీ ఉప సర్పంచ్ శంకర్, చందులాల్, సంతోష్, తిరుపతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బోరు మోటారు ప్రారంభం

తంగళ్లపల్లి, ఫిబ్రవరి 5: తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్‌లో శ్రీకృష్ణ యాదవ సంఘం చౌడలమ్మ దేవాలయం వద్ద బోరు మోటర్‌ను ఎంపీపీ పడిగెల మానస రాజు సోమవారం ప్రారంభించారు. స్థానిక ఎంపీటీసీ కరకవేని కుంటయ్య, నాయకులు కుర్మా రాజయ్య, శావణపల్లి బాలయ్య, పెంటల కనకయ్య, బోటుక ఎల్లం, రేగుల శ్రీనివాస్, జీల కొమురయ్య, బాలసాని వెంకటేష్, బోనుగాని శ్రీనివాస్, అంచ మల్లారెడ్డి, శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆసరా పింఛన్లు జమ చేయాలి

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 5: ఆసరా పింఛన్ లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పంతం రవి అన్నారు. సోమవారం సిరిసిల్ల పట్టణం సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత రెండు మాసాలుగా వివిధ రకాల ఆసరా పింఛన్ల లబ్ధిదారుల ఖాతాలలో డబ్బులను ప్రభుత్వం జయచేయక పోవడంతో ఆందోళనకు గురవుతున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆసరా పింఛన్లను రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. ప్రస్తుతం ఉన్న పింఛన్లు రెండు నెలలుగా ఇవ్వకపోవడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే డబ్బులు జమచేయాలని

మాదక ద్రవ్యాల నియంత్రణలో భాగస్వాములు కావాలి

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 5 : మాదక ద్రవ్యాల నియంత్రణలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరారు. సిరిసిల్ల అర్బన్ పరిధిలోని రాజీవ్‌నగర్‌లోని బస్తీ దవాఖానాలో పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్‌ను సోమవారం ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బస్తీ దవాఖానాలో డీ-అడిక్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. యువత గంజాయి, మత్తుపదార్థాలకు అలవాటు పడకుండా రాష్ట్రంలో తీసుకుంటున్నట్లు చెప్పారు. జిల్లాలో మత్తు పదార్థాలు, గంజాయి నిర్మూలనకు పోలీస్‌శాఖకు సహాయ సహకారాలను అందిస్తామ న్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మత్తుపదార్థాలకు సంబంధించి సమాచారం ఉంటే యువర్ ఎస్పీ వాట్సప్ నంబరు 6303922572కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ ఉదయ్‌రెడ్డి, ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌వో రజిత, జిల్లా ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ చీకోటి సంతోష్, మానసిక



ఎస్పీతో మాట్లాడుతున్న అది(శ్రీనివాస్

వైద్యులు డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ సతీష్, టౌన్‌సీఐ రఘుపతి, కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు ప్రకాష్, గడ్డం నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూరదేవరాజు, మంగ కిరణ్, గంభీరావుపేట ప్రశాంత్‌గౌడ్, సలేంద్రి వేణుగోపాల్‌యాదవ్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి



మాట్లాడుతున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

సిరిసిల్ల కలెక్టరేట్, ఫిబ్రవరి 5: జిల్లాలో గ్రామపంచాయతీలలో తాగునీటికి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు.గ్రామ పంచాయతీల్లో పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతీ రెండు గ్రామ పంచాయతీలకు ఒక ప్రత్యేక అధికారిని ఇటీవల నియమించారు. ప్రత్యేక అధికారులకు సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో శిక్షణ తరగతులను నిర్వహించారు. జిల్లా పరిషత్ సీఈవో గౌతంరెడ్డి బాధ్యతలపై అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీ నుంచి 15వ తేదీ వరకు గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో యువత, మహిళలను ప్రాభావితం చేయాలన్నారు. గ్రామాల అభివృద్ధి చేసి మంచి అవకాశం స్పెషల్ అధికారులకు వచ్చిందని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, , జిల్లా పంచాయితీ అధికారి రవీందర్, మిషన్ భగీరథ ఈఈ జానకిపాల్గొన్నారు.

వేములవాడ ప్రాంతీయ ఆస్పత్రి సిబ్బందికి అభినందనలు

సిరిసిల్ల కలెక్టరేట్, ఫిబ్రవరి 5: వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రి కేంద్ర ప్రభుత్వం నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్‌క్వాస్) సర్టిఫికెట్ పొందిన సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి సిబ్బందిని అభినందించారు. సోమవారం వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలెక్టర్‌ను కలిశారు. అవార్డు బాధ్యతను మరింత పెంచిందని, ఇదే స్ఫూర్తితో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ ఆర్.మహేష్‌రావు, డాక్టర్లు అనిల్, సంతోష్‌చారి, సిబ్బంది పాల్గొన్నారు.



వైద్యాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

ప్రజావాణికి విన్నపాల వెల్లువ



సమస్యలు వింటున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

సిరిసిల్ల కలెక్టరేట్, ఫిబ్రవరి 5 : కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి విన్నపాలు వెల్లువెత్తాయి. జిల్లా నలుమూల నుంచి ప్రజలు తరలిరావడంతో కలెక్టరేట్ కిటకిటలాడింది. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతితోపాటు అదనపు కలెక్టర్ పూజారి గౌతమిని కలిసి అర్జీలు అందజేశారు. అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని, త్వరితగితన పరిష్కారం చూపాలని అన్నారు. అర్జీ దారులకు లిఖిత పూర్వకంగా సమాచారం ఇవ్వలన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో మధుసూదన్, జిల్లా పరిషత్ సీఈవో గౌతంరెడ్డి, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి డ్రిప్ ఇప్పించండి

సిరిసిల్లఅర్బన్ పరిధిలోని రగుడుకు చెందిన బూర యాదగిరి అనే రైతు వ్యవసాయానికి డ్రిప్ ఇప్పించాలని కలెక్టర్‌ను కోరాడు. గ్రామ శివా రులో తనకు రెండు ఎకరాల వ్యవసాయ భూమి ఉందని అందులో వ్యవ సాయం చేసుకునేందుకు డ్రిప్ సౌకర్యం అవసరమని పేర్కొన్నాడు. దర ఖాస్తు చేసుకున్నా అధికారులు స్పందించడం లేదనిఆవేదన వ్యక్తం చేశాడు.

అధికారికంగా అప్‌గ్రేడ్ చేయాలి

సిరిసిల్ల అర్బన్ పరిధిలోని పెద్దూర్ ప్రభుత్వ పాఠశాలను అధికారికంగా అప్‌గ్రేడ్ చేయాలని విద్యాకమిటీ చైర్మన్ తమ్మెట జీవన్ కోరాడు. 2019-20లో 7వ తరగతి నుంచి 10వతరగతి వరకు అప్‌గ్రేడ్ చేసినా అధికారికంగా ప్రకటించలేదని పేర్కొన్నాడు. ప్రాథమికోన్నత పాఠశాలతో పాటు జిల్లా పరిషత్ పాఠశాల ఒకే చోట కొనసాగుతుం డడంతో తరగతి గదుల కొరత ఏర్పడిందని తెలిపాడు. సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు చదువు కోసం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నాడు. కలెక్టర్ స్పందించాలని కోరాడు.

గ్రామాలకు రంగనాయక సాగర్ నీటిని అందించాలి

తంగళ్లపల్లి మండలంలోని పలుగ్రామాలకు రంగనాయక సాగర్ నుంచి వచ్చే నీటిని అందించాలని చిన్నలింగాపూర్ ఎంపీటీసీ బైరినేని రాము కోరారు. మండలంలోని చిన్నలింగాపూర్, నర్సింహులపల్లె, బాలమల్లుపల్లె గ్రామాలకు ఉన్న కెనాల్ పనులు పూర్తి కాకపోవడంతో ఆ గ్రామాల్లో సాగు చేసిన పంటలు నీళ్ల లేక ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలం విఠలాపూర్ శివారులో ఉన్న ప్రభుత్వ భూముల్లో కెనాల్ నిర్మాణాన్ని అ గ్రామానికి చెందిన కిష్టయ్య రైతు అడ్డుకోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అధికారులు పరిశీలించి కెనాల్‌ను నిర్మించి నీటిని అందించాలని కోరారు.

ఎట్లుండె నా పల్లె..

- అన్నపూర్ణ రిజర్వాయర్‌లో నీరు తగ్గడంతో తేలిన అనంతగిరి
- కూలిన ఇళ్లను చూసి తమ అనుబంధాలు గుర్తు చేసుకుంటున్న నిర్వాసితులు
- అన్నంపెట్టిన ఊరును విడిచి అష్టకష్టాలు పడుతున్నామంటూ ఆవేదన

|7|




రిజర్వాయర్‌లో నీరు తగ్గడంతో కనిపిస్తున్న ఇళ్ల శిథిలాలు

రాజన్న క్షేత్రం.. భక్తజన సంద్రం

వేములవాడకు పోటెత్తిన భక్తులు

|7|



ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరిస్తున్న భక్తులు

ఈవీఎంల తనిఖీ పకడ్బందీగా చేపట్టాలి

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 5 : ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్(ఈవీఎం)ల మొదటి స్థాయి తనిఖీని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. సిరిసిల్ల అర్బన్ పరిధిలోని సర్ధాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని గోదాంలో చేపడుతున్న ఈవీఎంల తనిఖీని సోమవారం పరిశీలించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ నేతృత్వంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం తనిఖీలు జరుగుతున్నాయి.

ఐరన్ మాత్రల పంపిణీ

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 5: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో సోమవారం విద్యార్థినులకు ఐరన్ మాత్రలను పంపిణీ చేశారు. ఎనిమియా ముక్త్‌భారత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ప్రమోద, బాషా, ఎస్‌వో శిరీష, వైద్యసిబ్బంది అర్చన, రేణుక, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

రేపు సెస్ విద్యుత్ వినియోగదారుల సదస్సు

ముస్తాబాద్, ఫిబ్రవరి 5: ముస్తాబాద్ మండల కేంద్రంలోని సెస్ సేవా సదన్‌లో బుధవారం ఉదయం 10.30 గంటలకు విద్యుత్ వినియోదారుల సదస్సు నిర్వహించనున్నట్లు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిజామాబాద్ చైర్‌పర్సన్ ఎఫ్ఏసీ అండ్ మెంబర్ టెక్నికల్ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. గంభీరావుపేట సబ్ డివిజన్ పరిధిలో ఉన్న ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపెల్లి మండలాలకు చెందిన వినియోదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఎలుగుబంటి దాడి ఘటనపై అధికారుల ఆరా

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 5: ఎల్లారెడ్డిపేట మండలం దేవునిగుట్టతండాలో ఈ నెల 4న ఎలుగుబంటి దాడి చేసిన సంఘటనలో అదే తండాకు చెందిన రైతు గుగులోతు హరిలాల్ తీవ్రగాయాల పాలైన విషయం విధితమే. సోమవారం రాజన్నసిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల అటవీ శాఖ అధికారులు ఘటనపై ఆరా తీశారు. రాజన్నసిరిసిల్ల జిల్లా ఎఫ్ఆర్వో శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలోని అటవీ శాఖ అధికారులు దేవునిగుట్టతండా శివారు అటవీ ప్రాంతంలో పరిశీలించారు. ఎలుగుబంటి దాడి చేసినట్లు ఎలాంటి ఆనవాళ్లు లభించకపోవడంతో పక్కనే ఉన్న కామారెడ్డి జిల్లా అటవీ శాఖ అధికారులకు ఎఫ్ఆర్వో శ్రీనివాస్‌రావు సమాచారం అందించారు. దాంతో ఆ జిల్లాకు సంబంధించిన అధికారులు చేరుకోవడంతో వారితో కలిసి మాచారెడ్డి మండలం సోమారిపేట, బంజేపల్లి తదితర అటవీ గ్రామాల్లో ఆరా తీశారు. పూర్తి స్థాయిలో విచారించగా దాడికి గురైన హరిలాల్‌ను మాచారెడ్డి మండలానికి చెందిన 108 వాహనంలో రెండు జిల్లాల సరిహద్దు నుంచి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించామని వాహన సిబ్బంది పేర్కొన్నారని ఎఫ్ఆర్వో శ్రీనివాస్‌రావు వివరించారు. గొల్లపల్లి, వీర్నపల్లి ఎఫ్ఎస్‌వోలు సాకారం, రంజిత్‌కుమార్, ఎఫ్‌బీవోలు, మాచారెడ్డి మండల అటవీ శాఖ అధికారులు ఉన్నారు.

నాటు బాంబులు పేలడమే కారణమా?

దేవునిగుట్టతండాలో రైతు గుగులోతు హరిలాల్‌పై ఎలుగుబంటి దాడిపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. హరిలాల్‌తో పాటు మరో ఇద్దరు కలిసి కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం బంజేపల్లి అటవీ ప్రాంతంలో వన్యప్రాణులను వేటాడేందుకు వెళ్లి నాటు బాంబులను అమర్చుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు పేలడంతో ఘటన చోటు చేసుకుందని వినవస్తున్నాయి. హరిలాల్‌తో పాటు మరో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయని సమాచారం. గుట్టు చప్పుడు కాకుండా మాచారెడ్డి మండలానికి చెందిన 108 వాహనంలో ఎలుగుబంటి దాడి చేసిందని పేర్కొంటూ హరిలాల్‌ను ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారని తెలిసింది. మరో ఇద్దరిని కామారెడ్డికి తీసుకెళ్లినట్లు సమాచారం. హరిలాల్ పరిస్థితి విషమంగా మారడంతో హైదరాబాద్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారని తెలుస్తోంది. దీనిపై సిరిసిల్ల ఎఫ్ఆర్వో శ్రీనివాస్‌రావు వివరణ కోరగా పూర్తి స్థాయిలో దర్యాప్తు జరుపుతున్నామన్నారు.

జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్, ఫిబ్రవరి 5: రాజస్థాన్‌లో ఈ నెల 7 నుంచి 11 వరకు జరగనున్న జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఉమ్మడి జిల్లా క్రీడాకారులు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో గత నెల 28న జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల బాలికల హ్యాండ్‌బాల్ పోటీల్లో విశేష ప్రతిభ చాటిన ఉమ్మడి జిల్లా క్రీడాకారులు జైనపురం త్రిష, జక్కుల తేజశ్విని, గుంతకాల యశ్వంత్ జాతీయ స్థాయికి ఎంపికయ్యారని హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కరీంనగర్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రెడ్డవేని మధు, జిట్టబోయిన శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా ఈ క్రీడాకారులను జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నందెల్లి మహి పాల్, గసిరెడ్డి జనార్దన్ రెడ్డి పెటాటీఎస్ అధ్యక్ష,కార్యదర్శులు ఎ శ్రీనివాస్, ఎండి యూనుస్ పాష, డీవైఎస్‌ఓ కీర్తి రాజవీరు, హ్యాండ్ బాల్ సంఘం కోశాధికారి కలిగేటి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి జెట్టిపల్లి అశోక్, బాద్యులు వి రాజేందర్, ఐ శ్రీనివాస్, వి రాజ్‌కుమార్, భాస్కర్, అనూప్‌రెడ్డి, వీర్ పాల్ తదితరులు అభినందించారు.


హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

ఆత్మహత్యాయత్నం చేసిన మహిళ మృతి

● కట్నం వేధింపులని తల్లిదండ్రుల ఫిర్యాదు

గంగాధర, ఫిబ్రవరి 5: గంగాధర మండలం హిమ్మత్‌నగర్‌కు చెందిన ఏగుర్ల స్వప్న(27) గత నెల 29న ఆత్మహత్యాయత్నం చేయగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్ఐ అభిలాష్ తెలిపారు. రామడుగు మండలం దేశ్‌రాజ్‌పల్లికి చెందిన స్వప్నను గంగాధర మండలం హిమ్మత్‌నగర్‌కు చెందిన ఏగుర్ల కుమార్‌తో 2018లో వివాహం జరిపించారు. స్వప్నకు కుమారుడు, కుతురు జన్మించిన తరువాత సంవత్సరం నుంచి అదనపు కట్నంతో పాటు ఎకరం భూమి రిజిస్ట్రేషన్ చేయాలంటూ కుమార్ వేధిస్తుండేవాడు. దీనిపై స్వప్న తల్లిదండ్రులు హిమ్మత్‌నగర్‌లో పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించి కుమార్‌కు 2.30లక్షలు ఇచ్చారు. కొన్ని రోజుల కాపురం సజావుగా సాగినా మళ్లీ ఎకరం భూమి కావాలంటూ భర్త కుమార్‌తో పాటు అతని తల్లిదండ్రులు వేధింపులకు గురిచేయగా మనస్థాపంతో జనవరి 29న ఇంట్లోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ఆస్పత్రికి తరలించి స్వప్న తల్లిదండ్రులకు సమాచారం అందించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమ వారం మృతి చెందింది. స్వప్న తల్లి సత్తమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బిట్‌కాయిన్ పేరుతో మోసం

వీణవంక ఫిబ్రవరి5: మండలంలోని ఘన్ముక్ల గ్రామానికి చెందిన వడ్లూరి రాజు బిట్ కాయిన్‌లో పెట్టుబడి పెడితే అధిక డబ్బులు వస్తాయని ఆశపడి దాదాపు లక్ష ఏడు వేల రూపాయలు మోసపోయాడు. పోలీసుల వివరాల ప్రకారం.. జనవరి 6వ తేదీన అమిటల్ మార్కెటింగ్ కంపెనీలో జాబ్ ఉన్నదని మొదట కొంత డబ్బులు పెట్టుబడిగా పెట్టాలని అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్ మెసెజ్ వచ్చింది. క్రిప్టో కరెన్సీలో పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయని తప్పుడు సంకేతాలు ఇచ్చి 1,07,000 రూపాయలు కాజేశారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో రాజు పేర్కొన్నాడు.

'ప్రాజెక్టుల నీళ్లు తగ్గినయి.. మన ఊరు తేలిందంటే ఇట్ల వచ్చినం.. అగో చూడు.. మన పంచాయతీ ఆఫీసు.. అట్లనే ఉంది.. పాట్లోల్ల చింత చూడు.. నీళ్లలో ఉన్నా.. ఎండినా.. అప్పటి తీరుగనే నిలబడి ఉంది.. హనుమండ్ల గుడి చూడు.. దేవుడు లేకపోయినా ఇంకా మంచిగనే ఉంది.. మన ఇండ్లన్నీ ఏమైపాయె.. ఎవళ కోసమో మనం పుట్టి పెరిగిన ఊరు ఇడిసి పోతిమి.. ప్రాజెక్టుకు మన ఊరిపేరన్నా పెట్టకపోయిరి.. మనది కాని కాడికి పోయి తిప్పలు పడవడితిమి.. ఏం చేద్దాం.. మన రాతే ఇంత ఉంది'.. ఇదీ అనంతగిరి నిర్వాసితుల ఆవేదన. అన్నపూర్ణ రిజర్వాయర్‌లో నీరు తగ్గడంతో నాలుగేళ్లుగా నీట మునిగిన అనంతగిరి గ్రామం కనిపిస్తోంది. గ్రామంలోని శిథిలాలను ఈ ఊరి నిర్వాసితులు వచ్చి చూసి ఆ ప్రాంతంతో అనుబంధాన్ని గుర్తు చేసుకుంటున్నారు..


తమ ఇళ్లను చూసుకుంటున్న మహిళలు

ఎట్లుండె నా పల్లె..

అన్నపూర్ణ రిజర్వాయర్‌లో నీరు తగ్గడంతో తేలిన అనంతగిరి

- కూలిన ఇళ్లను చూసి తమ అనుబంధాలు గుర్తు చేసుకుంటున్న నిర్వాసితులు
- అన్నంపెట్టిన ఊరును విడిచి అష్టకష్టాలు పడుతున్నామంటూ ఆవేదన

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 5: అన్నపూర్ణ రిజర్వాయర్‌లో నీరు తగ్గడంతో మునిగిన అనంతగిరి గ్రామంలోని శిథిలమైన ఇళ్లు కనిపిస్తున్నాయి. ఊరితో తమకున్న అనుబంధాన్ని గుర్తు తెచ్చుకొని గ్రామస్థులు శిథిలమైన తమ ఇళ్లను చూస్తూ తమ బాధను దిగమింగుకుటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని 10వ ప్యాకేజీలో భాగంగా అనంతగిరి గ్రామసమీపంలో 3.5 టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్టు నిర్మించారు. తాము గ్రామాన్ని విడిచిపెట్ట లేమని, ప్రాజెక్టు డిజైన్ మార్చాలని గ్రామస్తులు చేసిన పోరాటాలు పనిచేయలేదు. అనంతగిరి గ్రామానికి చెందిన 2,500 ఎకరాల భూమిని సేకరించారు. ప్రాజెక్టు పనులు పూర్తి అయ్యేనాటికి ఉన్న 837 ఇళ్లు, 1,135 కుటుంబాలకు పరిహారం ఇచ్చి గ్రామాన్ని ఖాళీ చేయించారు. 2020లో ప్రాజెక్టును ప్రారంభించి దానికి అన్నపూర్ణ రిజర్వాయర్‌గా నామకరణం చేశారు. తాము సర్వస్వాన్ని కోల్పోయినందున కనీసం తమ గ్రామం పేరు అయినా అనంతగిరి ప్రాజెక్టుకు పెట్టాలని గ్రామస్థులు కోరారు. లేకపోతే తమ గ్రామంలోని ముత్యాల పోచమ్మ పేరు పెట్టాలని వేడుకున్నారు. ప్రభుత్వం వారి వినతులను పట్టించుకోలేదు.


నీరు తగ్గడంతో తేలిన ఇళ్ల శిథిలాలు

● నాలుగు సంవత్సరాలకు తేలిన గ్రామం

అన్నపూర్ణ రిజర్వాయర్ నిర్మించిన నాలుగు సంవత్సరాలు నిండుకుండలా ఉండేది. ప్రస్తుతం ఒక టీఎంసీ నీరు మాత్రమే ఉండటంతో శిథిలమైన ఇళ్ళు కనిపిస్తున్నాయి. తమ ఇల్లు ఎక్కడ ఉందో గుర్తించి గ్రామస్తులు కుటీంబీకులతో కలిసి చూసి వస్తున్నారు. శిథిలమైన ఇంటి భవనాల నుంచి కొంతమంది స్టీల్‌ను తీసుకెళుతున్నారు. గతంలో గ్రామానికంతటికి ఆలంబనగా నిలిచిన కుమ్మరికుంట, కొత్తచెరువులు బోసిబోయి కనిపిస్తున్నాయి. గ్రామస్తులంతా ప్రతి రోజు మంచి చెడులు మాట్లాడుకునే పొట్లోల్ల చింత ఇప్పటికీ నిలబడే ఉంది. గ్రామపంచాయితీ కార్యాలయం, ఆంజనేయస్వామి ఆలయం, ప్రభుత్వ పాఠశాల భవనాలు చెక్కు చెదరకుండా ఉన్నాయి.


ప్రాజెక్టు నిర్మాణానికి ముందు అనంతగిరి గ్రామం (ఫైల్)

● సమస్యలు తీరలేదు

తమ పుట్టిన ఊరును విడిచిపెట్టినా తమ సమస్యలు మాత్రం తీరలేదని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికి కొంత మందికి పూర్తిస్థాయిలో పరిహారం అందలేదు. మరికొంత మంది న్యాయస్థానాలను ఆశ్రయించారు.


పాఠశాల భవనాలు

పుట్టిపెరిగిన ఊరును చూసి బాధను దిగమింగుకుంటున్నాం..



- కూనబోయిన శంబయ్య, అనంతగిరి

పుట్టిపెరిగిన ఊరి ప్రస్తుత పరిస్థితిని చూసి బాధను దిగమింగుకుంటన్నాం. గ్రామంలో అన్నిరకాల పనులు చేసుకునేవాళ్లం. అందరం పొట్లోల్ల చింత దగ్గర కలిసి మంచీ, చెడు మాట్లాడుకునేవాళ్లం. ఇప్పడు కాలనీలో అలాంటి పరిస్థితి లేదు. ఊరుతేలిందని పిల్లలు తీసుకువస్తే వచ్చిన. కూలిన ఇంటిని చూస్తే ఎంతో బాధ అనిపిస్తోంది. 80 సంవత్సరాలు అనంతగిరి గ్రామంలోనే ఉన్నా. ముసలితనంలో ఊరికి దూరమైన.

ఊరు విడిచి ఎటుగాని వాళ్లం అయ్యాం



- వల్లంపట్ల రాజవ్వ, అనంతగిరి

ప్రభుత్వం ప్రాజెక్టు కట్టడంతో ఊరు విడిచి కాలనీకి పొయ్యి ఎటుగాని వాళ్లమయ్యాం. ఇన్నిరోజులు నీరు ఉండటంతో ఏమీ అనిపించలేదు. ఇండ్లు తేలిన తర్వాత వచ్చి చూస్తే ఎంతో బాధనిపిస్తోంది. పరులకు కూడా ఇటువంటి కష్టాలు రావద్దు.

ఎస్సీ వర్గీకరణపై సుంప్రీకోర్టులో నేడు విచారణ

● ఢిల్లీకి తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 5: సుప్రీంకోర్టులో మంగళవారం ఎస్సీ వర్గీకరణపై ఏడుగురు జడ్జీల బెంచ్ ముందు వాదనలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మానకొండూర్, జుక్కల్ ఎమ్మెల్యేలు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, తోట లక్ష్మీకాంతరావు ఢిల్లీకి వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఈ నలుగురు వాదనలు వినిపించేందుకు అవసరమైన సమాచారంతో అడ్వకేట్లతో సహా ఢిల్లీకి వెళ్లారు. జనాభా దామాషా పద్ధతిలో ఎస్సీ వర్గీకరణ జరుగాలనే అంశంపై చర్చిస్తారని పార్టీవర్గాలు వెల్లడించాయి.

చోరీ కేసులో మూడేళ్ల జైలు

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 5: చోరీ కేసులో నిందితురాలికి మూడేళ్ల జైలు శిక్ష, రూ. 2వేల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి మెజిస్ట్రేట్ ప్రవీణ్ సోమవారం తీర్పు ఇచ్చారు. ముస్తాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ముస్తాబాద్ మండలంలోని నామాపూర్‌కి చెందిన జంగటి లక్ష్మి ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో గంభీరావుపేటకు చెందిన పాటి సునీత మాయమాటలు చెప్పి బంగారు అభరణాలు దోచుకొని పరారైంది. ఈ ఘటనపై బాధితురాలు లక్ష్మి ఫిర్యాదు మేరకు పాటి సునీతను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపారు. కేసు పూర్వపరాలను పరిశీలించిన మెజిస్ట్రేట్ నిందతురాలిపై నేరం రుజువు కావడంతో మూడేళ్ల జైలు, రూ.2వేల జరిమానా విధించారు.

హుజూరాబాద్‌లో కోతుల బెడద

● ఇద్దరికి గాయాలు

హుజూరాబాద్, ఫిబ్రవరి 5: హుజూరాబాద్ పట్టణంలో రోజు రోజుకు కోతుల బెడద ఎక్కువైంది. పది రోజుల క్రితం విద్యానగర్‌లో కోతులు ఒకరిని గాయపరచగా తాజాగా సోమవారం పట్టణంలోని తునికి సమ్మయ్య, ఆర్ లచ్చమ్మలను ఇంటి ముందు కోతులు దాడి చేశాయి. చికిత్స నిమిత్తం హుజూరాబాద్ ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. హుజూరాబాద్‌లో వేలాది కోతులు రోడ్డు వెంట తిరుగుతున్నాయి. వీటిని పట్టించుకోవాల్సిన మున్సిపల్ పాలకవర్గం అటూ వైపు కన్నెత్తి చూడడం లేదు. ఫలితంగా ప్రజలు కోతుల బెడదతో భయపడుతున్నారు. తలుపు తీసి ఉంటే ఇంట్లోకి చొరబడి వస్తువులను చిందర వందర చేయడంతో పాటు దాడలు చేస్తున్నాయి. పిల్లలు, వృద్ధులపై దాడులు చేసి గాయపరుస్తున్నాయి. రోడ్డుపైకి వెళ్లాలంటేనే జనం భయపడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ పాలకవర్గ సభ్యులు కోతుల బెడద లేకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

భక్త జనసంద్రంగా రాజన్న క్షేత్రం


భక్తులతో కిక్కిరిసిపోయిన ఆలయ పరిసరాలు


ఆలయ పార్కింగ్ స్థలంలో నిలిపి ఉంచిన భక్తుల వాహనాలు

వేములవాడ, ఫిబ్రవరి 5: వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం సోమవారం అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తజనంతో జాతరను తలపించింది. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లడానికి ముందు శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకునే ఆనవాయితీ ప్రకారం ప్రతినిత్యం వేలాది మంది భక్తులు వేములవాడకు తరలివస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి నుండి సోమవారం రాత్రి వరకు సుమారు 80 వేలకు పైగా భక్తులు శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించినట్లు అంచనా. ఆదివారం తెల్లవారుజాము నుండి ప్రారంభమైన శ్రీ స్వామివారి దర్శనం రాత్రంతా కొనసాగగా సోమవారం రాత్రి వరకు భక్తులు నిరంతరాయంగా శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ఆలయ కళ్యాణ కట్టలో తలనీలాలు సమర్పించి ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం సర్వదర్శనం, శీఘ్ర దర్శనం క్యూలైన్ల మీదుగా ఆలయంలోకి చేరుకొని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కు చెల్లించుకునేందుకు భక్తులు గంటల కొద్దీ నిరీక్షించాల్సి వచ్చింది. సుమారు నాలుగు నుండి ఐదు గంటల పైగా సమయం అవసరమైంది. ఆదివారం ఉదయం నుండి ప్రారంభమైన కోడె మొక్కు చెల్లింపు సోమవారం రాత్రి వరకు నిరంతరాయంగా సాగింది. భక్తుల వాహనాలతో గుడి చెరువు పార్కింగ్ ప్రదేశం పూర్తిగా నిండిపోయింది. బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగింది. వేలాది మంది భక్తులు తలపై బోనం పెట్టుకొని క్యూ లైన్లలో గంటలకు పైగా నిరీక్షించి ఆలయంలో చేరుకుని బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

రుద్రంగి ఫిబ్రవరి 5: మండల కేంద్రంలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రుద్రంగికి చెందిన సుద్దాల భూమయ్య కొద్ది రోజులుగా కొండగట్టులో ఉంటున్నాడు. ఇంటికి తాళం వేసి ఉండడంతో ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడి దొంగతనానికి పాల్పడ్డారు. సోమవారం సాయంత్రం ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో చుట్టుపక్కల వారు భూమయ్య కూతురుకు సమాచారం అందించారు. దీంతో పాటు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై అశోక్ ఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యులు అందుబాటులో లేకపోవడంతో చోరీ సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై అశోక్ తెలిపారు.

తాళాలు పగులగొట్టి 'డబుల్' ఇళ్లలోకి ప్రవేశం


డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద లబ్ధిదారులు

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 5: డబుల్‌బెడ్‌రూంల లబ్ధిదారుల ఎంపిక గ్రామసభ ద్వారా జరిగినా అప్పగించక పోవడంతో పెద్దలింగాపూర్ గ్రామంలో లబ్ధిదారులు తాళాలు పగలగొట్టి గృహప్రవేశం చేశారు. ప్రభుత్వం డబుల్‌బెడ్ రూంల నిర్మాణంలో భాగంగా పెద్దలింగాపూర్ గ్రామంలో 40 డబుల్‌బెడ్‌రూంల ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. గ్రామసభ ద్వారా 16 నెలల క్రితం లబ్ధిదారులను ఎంపిక చేశారు. ప్రభుత్వం మారడం గ్రామంలో మరోసారి గ్రామసభ ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందనే వదంతులు వ్యాపించడంతో లబ్ధిదారులు సోమవారం ఉదయం తాళాలు పగటగొట్టి గృహప్రవేశాలు చేశారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ జావెద్‌అహమ్మద్, ఎస్సై సుధాకర్, ఆర్ఐ షఫీలు డబుల్‌బెడ్‌రూం వద్దకు చేరుకొని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. త్వరలోనే ప్రొసీడింగ్‌లు అందిస్తామని, అప్పటి వరకు డబుల్‌బెడ్‌రూంల నుంచి వెళ్లిపోవాలని లబ్ధిదారులకు అధికారులు సూచించారు.

మెడపై కత్తి పెట్టి బంగారు ఆభరణాలు అపహరణ

కోనరావుపేట, జనవరి 5 : ఓ మహిళ మెడపై ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు కత్తి పెట్టి మూడు తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న అడిషనల్ ఎస్పీ చంద్రయ్య దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. దొంగల కోసం డాగ్ స్క్వాడ్‌తో గాలింపు చేపట్టారు. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... కోనరావుపేట మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన నంది సిద్ధవ్వ సోమవారం తెల్లవారుజామున సుమారు మూడు గంటల ప్రాంతంలో బాత్రూం కోసం బయటకు వచ్చింది. అక్కడే ఉన్న ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు అకస్మాత్తుగా ఆమె మీద పడి ఒకరు గొంతుపై కత్తి పెట్టి నోరు మూసి మెడలో ఉన్న పుస్తెలతాడు, చెవులకున్న కమ్మలు అపహరించారు. అరుస్తే చంపేస్తామని బెదిరించారు. సుమారు మూడు తులాల బంగారు ఆభరణాలు రెండు లక్షల విలువ గలవి దొంగిలించి పరారయ్యారు. విషయం తెలుసుకున్న అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, వేములవాడ డిఎస్‌పి నాగేంద్రచారి, చందుర్తి సిఐ కిరణ్ కుమార్, కోనరావుపేట ఎస్సై ఆంజనేయులు, ఏఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించి డాగ్ స్కాడ్‌తో గాలింపు చేపట్టారు. దొంగలను త్వరలోనే పట్టుకుంటామని, గ్రామాల్లో కొత్త వ్యక్తులు వస్తే సమాచారం ఇవ్వాలన్నారు. కొంతమంది యువకులు జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నారని మంగళపల్లిలో జరిగిన చోరీని త్వరలోనే చేధిస్తామని గ్రామాల్లో కొత్త వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించాలని అడిషనల్ ఎస్పీ చంద్రయ్య పేర్కొన్నారు. మండలంలోని మంగళపల్లి గ్రామంలో దొంగతనం జరిగిన తీరును పరిశీలించి మాటాడారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వేసవిలో దొంగతనం జరిగే ప్రమాదం ఉందని అన్నారు. వెంటనే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.


వివరాలు సేకరిస్తున్న జిల్లా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య

ప్రజా సంక్షేమానికి పెద్దపీట



చెక్కు పంపిణీ చేస్తున్న ఆది శ్రీనివాస్

వేములవాడ, ఫిబ్రవరి 5:ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వేములవాడ శాసన సభ్యుడు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలో సోమవారం 77 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టోలో చేర్చిన ప్రతి హామీని అమలు చేస్తామని, 6 గ్యారెంటీలలో భాగంగా ఇప్పటికే మహాలక్ష్మి పేరిట మహిళలకు ఉచిత బస్ ప్రయాణంతోపాటు ఆరోగ్య శ్రీ పథకం రూ.10లక్షల పరిమితి పెంపు అమలు జరుగుతోం దని అన్నారు. ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చే మరో రెండు పథకాలైన రూ.500 సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం మరోవారం రోజుల్లోగా అమలవుతా యన్నారు. దీనిపై ఇప్పటికే సీఎం రేవంత్ క్లారిటీ ఇచ్చినట్లు తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, ఆలయ అభివృద్ధి కొరకు ఎన్నో పోరాటాలు చేసిన వ్యక్తిగా ఇప్పటికే సీఎం రేవంత్ అధ్యక్షతన వీటీఏడీఏ సమావేశం నిర్వహించామని తెలిపారు. అథారిటీ వైస్ చైర్మన్ గా ఉన్న కలెక్టర్ అనురాగ్ జయంతి ఆలయ అభివృద్ధిపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో సీఎం అధ్యక్షుడిగా ఉన్నా ఒక్క సమావేశం ఏర్పాటు చేయలేదని, ఆలయ అభివృద్ధిని పట్టించుకోలేదని అన్నారు. దీంతో హెచ్‌ఎండీఏ ద్వారా గతంలో మంజూరైన రూ. 30కోట్ల నిధులలో నుంచి రూ. 20 కోట్లు తిరిగి వెళ్లిపోతే, సీఎంతో మాట్లాడి మళ్లీ రూ. 20 కోట్లను తెప్పించినట్లు చెప్పారు. మరికొద్ది రోజుల్లోనే పెండింగ్‌లో ఉన్న రోడ్ల విస్తరణ, మూలవాగు బ్రిడ్జి నిర్మాణం, శివార్చన వేదిక, గుడి చెరువు బండ్ నిర్మాణం వంటి పనులు పూర్తవుతాయని, మురికి కూపంగా మారిన రాజన్న గుడి చెరువు, మూలవాగును ప్రక్షాళన చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఎస్డీఎఫ్ నిధులు మంజూరు కొరకు ఇప్పటికే అధికారులకు ఆదేశాలు అందాయని అన్నారు. నిధులు విడు దలైన వెంటనే డ్రెయినేజీ వ్యవస్థను మెరుగు పరు స్తామన్నారు. రాజన్న ఆలయాన్ని, పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. సాగునీటి రంగం అభివృద్ధిలో భాగంగా మరిపల్లి రిజర్వాయర్ పూర్తి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తహసీల్దార్ మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, నాయకులు సంగ స్వామి యాదవ్, చిలుక రమేష్, పుల్కం రాజు, పీర్ మహమ్మద్, వంగల శ్రీనివాస్, పులి రాంబాబు గౌడ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వేములవాడ: ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీకి చెందిన తేజ కుటుంబాన్ని ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ పరామర్శించారు. బాలానగర్ బైపాస్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తేజ మృతి చెందాడు. మున్సిపల్ కౌన్సిలర్ బింగి మహేష్, స్థానిక నాయకులు ఆయన వెంట ఉన్నారు.

బీఆర్‌ఎస్ శ్రేణుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 5: బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల నిరసనలు వెల్లువెత్తాయి. సోమవారం సిరిసిల్ల పట్టణం అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, జిల్లా, పట్టణ, వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫొటోలతో నిరసన వ్యక్తం చేశారు. రాస్తారోకో చేపట్టారు. దీంతో సిరిసిల్ల పట్టణం నుంచి సిద్దిపేటకు వెళ్లే వాహనాలు అరగంట వరకు స్తంభించాయి. దీంతో పోలీసులు రోడ్డుపై బైఠాయించిన బీఆర్‌ఎస్ నాయకులను బలవంతంగా ఈడ్చివేసేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేయడానికి బీఆర్‌ఎస్ నాయకులు ప్రయత్నించగా డీఎస్పీ ఉదయ్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు, బీఆర్‌ఎస్ నాయకుల మధ్య తోపాలాటతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఒకవైపు పోలీసులు దిష్టి బొమ్మ దహనాన్ని అడ్డుకుంటుండగా మరోవైపు బీఆర్‌ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫొటోలను దహనం చేశారు. ముఖ్యమంత్రి డౌన్ డౌన్.. కేటీఆర్ అడ్డా సిరిసిల్ల గడ్డా అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి ఎలాంటి భాషా మాట్లాడాలో తెలయని నిజమైన రండా రేవంత్‌రెడ్డే అన్నారు. ఆర్ఆర్ అంటే ఎవరో తెలంగాణ ప్రజలందరికి తెలుసని వ్యగ్యంగా ఉదహరించారు. తెలంగాణ ప్రజల ఓట్ల కోసం అమలుగానీ హామీలను ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెద్ద 420 అని ఆరోపించారు. ఎమ్మెల్సీకి డబ్బుల సంచులివ్వజూసి అడ్డంగా దొరికిపోయిన 420 రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక అసహనం, అహంకారంతో మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటాంటి ముఖ్యమంత్రి ఉన్నందుకు సిగ్గుపడాలన్నారు. ముఖ్యమంత్రి భాషా ఇలానే ఉంటే భవిష్యత్‌లో ప్రజల చేత పరాభావం తప్పదని హెచ్చరించారు. జాతీయ కాంగ్రెస్ మెడలు వంచే టీఆర్‌ఎస్ తెలంగాణ తెచ్చిందన్నారు. దేశంలో, రాష్ట్రంలో ఉన్నప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం ఏంచేయలేక పోయిందని మేనేజ్ మెంట్ కోటాలో తెచ్చుకున్న ముఖ్యమంత్రివి నీవు ఏం చేయలేవని అన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ సాధించుకున్నామని, సాధించుకున్న రాష్ట్రంను దేశంలోనే అగ్రగామిగా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిలపారని అన్నారు. రానున్న రోజులలో తెలంగాణ ప్రజలు కేసీఆర్ వెన్నంటి ఉంటూ మీ నడ్డివిరుస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, ప్రధాన కార్యదర్శి మ్యాన రవి, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ జిల్లా, సిరిసిల్ల పట్టణం నాయకులు, సిరిసిల్ల నియోజక వర్గం పరిధిలోని వివిధ మండలాల బీఆర్ఎఎస్ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు మాజీ సర్పంచ్‌లు, బీఆర్‌ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

గంభీరావుపేట: గంభీరావుపేట మండల కేంద్రంలో సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. కామారెడ్డి- సిద్దిపేట ప్రధాన రోడ్డుపై బైఠాయించి, సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, బాధ్యత మరిచి మాట్లాడిన తీరును ప్రజలు గమనిస్తున్నారని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి, సెస్ డైరెక్టర్ నారాయణరావు, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు హైమద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దయాకర్‌రావు, మండల మహిళ నాయకురాలు సుతారి సంపూర్ణ, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

గడప గడపకు కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించాలి

ముస్తాబాద్, ఫిబ్రవరి 5 : గ్రామాల్లో గడప గడపకు కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు మెర్గు అంజాగౌడ్ అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరనున్నట్లు తెలిపారు. ముస్తాబాద్‌కు చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మట్ట వెంకటేశ్వర్‌రెడ్డి నర్సాపూర్ నియోజక వర్గ ప్రభారీగా నియామకమైన సందర్భంగా అభినందించారు.

పురస్కార గ్రహీతకు సన్మానం

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 5: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన కార్వింగ్ కళాకారుడు, జాతీయ పురస్కార గ్రహీత శ్యామంతుల అనిల్‌ను స్థానిక జడ్పీటీసీ కార్యాలయంలో జడ్పీటీసీ లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలోని నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ వారు అనిల్ ఇటీవల గుమ్మడి కాయ, క్యారెట్‌తో రామమందిరం తయారు చేయడంతో ప్రతిభను గుర్తించి విశిష్ట స్ఫూర్తి చిత్రకళారత్న పురస్కారాన్ని అందజేసింది. నాయకులు కృష్ణహరి, సుభాష్, భాస్కర్, కాంతారావు, సుధాకర్‌రావు, వెంకట్‌రెడ్డి, కిషన్, నాగరాజు, కొమురయ్య పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 5: ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 1996-1997 పదో తరగతి పూర్వ విద్యార్థులు పాఠశాలతోపాటు అల్మాస్‌పూర్‌లోని కేజీబీవీలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని సోమవారం అందజేశారు. 10జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.5 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందజేస్తామని పేర్కొన్నారు. హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ముస్తాబాద్, ఫిబ్రవరి 5: ముస్తాబాద్ మండల కేంద్రంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు ఒలాద్రి ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సంఘం ద్వితీయ వైజ్ఞానిక మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈనెల 11, 12వ తేదీల్లో మహాసభలు నిర్వహించనున్నారు. ఉపాధ్యక్షుడు డి. హనుమంతరెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లారీ డ్రైవర్‌కు జైలు, జరిమానా

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 5: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి కేసులో లారీ డ్రైవర్‌కు జైలు శిక్షతోపాటు జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ తీర్పు చెప్పారని ఎస్ఐ రమాకాంత్ సోమవారం తెలిపారు. ఆయన కథనం మేరకు.. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఎండీ ఆసిఫ్, దాయి భాస్కర్ ద్విచక్రవాహనంపై మండల కేంద్రంలోని కొత్త బస్టాండు నుంచి వెళుతున్నారు. తంగళ్లపల్లి మండలం తాడూరు గ్రామానికి చెందిన జవాజి ఆనందరావు అతి వేగంగా లారీతో బైక్‌ను ఢీకొట్టాడు. దాంతో వెనుకాల కూర్చున్న యువకుడు దాయి భాస్కర్ మృతి చెందాడు. బాధితుడు ఆసిఫ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన జడ్జీ ప్రవీణ్ లారీ డ్రైవర్ జవాజి ఆనంద్‌రావుకు యేడాది జైలు శిక్షతో పాటు రూ.1200 జరిమానా విధించడంతో జైలుకు తరలించామని ఎస్ఐ వివరించారు.

టైరు పగిలి చెట్టును ఢీకొన్న కారు.. భక్తులకు గాయాలు

చందుర్తి, జనవరి 5 : చందుర్తి మండలం ఎనగల్ గ్రామ శివారులో టైరు పగిలి ఓ చెట్టును ఢీకొన్న సంఘటనలో డ్రైవర్‌తోపాటు మరో ముగ్గురికి గాయాలయ్యాయి. గ్రామస్థుల కథనం ప్రకారం... నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం దమ్మన్నపేటకు చెందిన ఓ కుటుంబం కారులో వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి దర్శనానికి బయలుదేరారు. చందుర్తి మండలం ఎనగల్ శివారులో కారు టైరు పగలడంతో డ్రైవర్ సంజీవ్‌తోపాటు కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు మహిళలకు తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం వేములవాడలోని ఆస్పత్రికి తరలించారు.

అదనపు బాధ్యతలు స్వీకరించిన ఎంపీవో ఆరీఫ్

తంగళ్లపల్లి, ఫిబ్రవరి 5: తంగళ్లపల్లి మండల పరిషత్ ఎంపీవోగా అదనపు బాధ్యతలను ముస్తాబాద్ ఎంపీవో ఆరిఫ్ స్వీకరించారు. పక్షం రోజుల క్రితమే తంగళ్లపల్లి ఎంపీవోగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ డీపీవో ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు స్వీకరించకుండా సెలవులో వెళ్లిన ఎంపీవో ఎట్టకేలకు సోమవారం ఎంపీవోగా బాధ్యతలు స్వీకరించారు.

ఆత్మీయ సన్మానం

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 5: పంచాయతీ పాలక వర్గం పదవీ కాలం ముగియడంతో ఎల్లారెడ్డిపేట మండలం అగ్రహారం గ్రామ పంచాయతీ పాలక వర్గాన్ని స్థానికులు సోమవారం ఆత్మీయ సన్మానం చేశారు. ఐదేళ్ల గ్రామాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. పదవులు లేకున్నా ప్రజలకు సేవ చేయాలని కోరారు. మాజీ సర్పంచ్ అమృత, మాజీ ఉప సర్పంచ్ బాలు, మాజీ వార్డు సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

మైదానాన్ని పరిశీలించిన ఐపీఎఫ్ ప్రతినిధులు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 5: అబుదాబిలోని షేక్ జహేదు స్పోర్ట్స్ మైదానంలో ఈ నెల 13న నిర్వహించనున్న 'అహ్లాన్ మోదీ' బహిరంగ సభ ఏర్పాట్లను ఇండియన్ పీపుల్స్ ఫోర్మ్ ప్రతినిధులు పరిశీలించారని ఆ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కుంభాల మహేందర్‌రెడ్డి సోమవారం తెలిపారు. అహ్లాన్ మోదీ పేరిట 65వేల మందితో బహిరంగ సభను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఐపీఎఫ్ యూఏఈ అధ్యక్షుడు జితేందర్ వైద్య, సభ్యులు దీపికశ్రీనివాస్, వంశీగౌడ్, నవనీత్, అశోక్, శరత్‌గౌడ్ పాల్గొన్నారు.

నరేంద్ర మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం

గంభీరావుపేట, ఫిబ్రవరి 5 : గంభీరావుపేట మండలం ముచ్చర్ల తండాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఎంపీ బండి సంజయ్ చిత్రపటానికి బీజేపీ నాయకులు సోమవారం క్షీరాభిషేకం చేశారు. ముచ్చర్ల తండాలో నిర్మిస్తున్న సేవాలాల్ మహారాజ్ ఆలయానికి ఎంపీ బండి సంజయ్ గిరిజన కోటా కింద రూ.5 లక్షల రూపాయలను మంజూరు చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు గంట అశోక్, మాజీ సర్పంచ్ రజితఅనిల్, మైనార్టీ మోర్చ జిల్లా అధ్యక్షుడు వాజిద్ హుస్సేన్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు విగ్నేష్. కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు రమేష్, బీజేవైఎం మండల జిల్లా ఉపాధ్యక్షుడు పర్శాగౌడ్, నాయకులు

విద్యా వైజ్ఞానిక మహా సభలు

చందుర్తి, జనవరి 5 : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11 నుంచి 12 వరకు ఖమ్మంలో నిర్వహించనున్న రాష్ట్ర ద్వితీయ విద్య వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని మండల నోడల్ అధికారి వినయ్ కుమార్ అన్నారు. మండలంలోని మర్రిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రాష్ట్ర ద్వితీయ విద్య వైజ్ఞానిక మహాసభల పోస్టర్ను ఆవిష్కరించారు. టీపీటీఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై మహేష్, టి సంజీవ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్, కృష్ణ చైతన్యపి. శ్రీనివాస్, రవి, శ్రీనివాస్, మధుసూదన్, బాలకిషన్, లచ్చిరెడ్డి, చంద్రశేఖర్ రాజు, గంగనర్సయ్య, అంజయ్య పాల్గొన్నారు.

ప్రయాణికుల రక్షణకు బస్సుల్లో సీసీ కెమెరాలు



పరిశీలిస్తున్న ఆది శ్రీనివాస్, ఎస్పీ అఖిల్ మహాజన్

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 5: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల రక్షణార్థం సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ ఆర్టీసీ బస్టాండులో సోమవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి బస్‌లో భరోసా పెజ్-2 కార్యక్రమంలో భాగంగా బస్సుల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రయాణిస్తున్న మహిళలకు, ప్రయాణికులకు బస్ భరోసా కార్యక్రమం ద్వారా రెండు పేజ్‌లలో 145 బస్సుల్లో సీసీ కెమెరాలు అమర్చి భద్రతనివ్వనున్నామని అన్నారు. అందులో భాగంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నేడు 74 ఆర్టీసీ బస్సుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్ ప్రయాణంతో బస్సుల్లో రద్దీ పెరిగిందన్నారు. మహిళలు సురక్షితంగా పూర్తి రక్షణతో ఏ సమయంలోనైనా ప్రయాణించేందుకు

మహిళల భద్రతకు భరోసా

మహిళలు, ఉద్యోగం చేసేవారు. గృహిణులు, విద్యార్థినులు ఎక్కువగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తారని, వారికి భద్రత కల్పిం చడం కోసమే బస్‌లో భరోసా అని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. వేములవాడ ఆర్టీసీ బస్టాండులో బస్సులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో రాత్రి సమయాల్లో ప్రయాణించేందుకు భద్రతను కల్పించడం కోసం ఆధునిక సాంకేతికను ఉపయో గిస్తూ శాంతిభద్రతల పరిరక్ష కాపాడం ఎంతో అవసరమని అన్నారు. ముఖ్యంగా మహిళల రక్షణ కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆర్టీసీ బస్‌లతో రెడు దశలలో 145 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అనంతరం ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ కరుణాక్ డిపో మేనేజర్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతో స్వేచ్ఛా వాతావరణం

చందుర్తి, ఫిబ్రవరి 5 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో ప్రజలకు స్వేచ్ఛా వాతావరణం ఏర్పడిందని, ప్రగతి భవన్‌ను ప్రజా దర్బార్‌గా మార్చామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం లింగంపేటలో సోమవారం కృతజ్ఞతా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో తన గెలుపు కోసం కష్టపడి, కృషి చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలన్నారు. జడ్పీటీసీ నాగం కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, నాయకులు గొట్టె ప్రభాకర్, బండారి శేఖర్, ముస్కు ముకుందరెడ్డి, రాములు, మల్లేశం, దేవాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్‌ను కలిసిన నాగారం గ్రామస్థులు

కోనరావుపేట, ఫిబ్రవరి 5: కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన పలువురు నాయకులు, గ్రామస్థులు రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను సోమవారం కలిశారు. ఈ సందర్భంగా మాఘ అమావాస్య జాతరకు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన స్పందించినట్లు తెలిపారు.

యాజమాన్యా పద్ధతులు పాటించాలి

చందుర్తి, జనవరి 5: యాసంగివరిలో కాండం తొలిచే పురుగు ఉధృతం అవుతున్న నేపథ్యంలో రైతులు మంచి యాజమాన్యం పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయ విస్తీర్ణాధికారిని రమ్య సూచించారు. చందుర్తి మండలం మూడపెల్లిలో క్షేత్రస్థాయిలో రైతులకు సోమవారం అవగాహన కల్పించారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

సీఎం వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ నాయకుల ఆగ్రహం



మాట్లాడుతున్న తోట ఆగయ్య, కొండూరు రవీందర్‌రావు

సిరిసిల్ల, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవత్‌రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన తొలి సీఎం కేసీఆర్‌ను వీధి రౌడీగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సోమవారం సిరిసిల్లలోని బీఆర్ ఎస్ జిల్లా కార్యాలయ భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ కేసీఆర్ రెండు పర్యాయాలుగా ముఖ్యమంత్రిగా ప్రజల అభిమానాన్ని చూరగొన్నారన్నారు. తెలంగాణ ప్రజల్లో చెరగని ముద్రను పాలనపరంగా వేశారన్నారు. రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో మోసపు మాటలు, మీడియాలో గ్లోబల్ ప్రచారం, ప్రకటనలతో గెలిచారన్నారు. రేవంత్ రెడ్డి 420 హామీలు ఇచ్చారని వాటిని నెరవేర్చకుండా మాట్లాడుతున్నారని అన్నారు. నెరవేర్చని పక్షంలో చవట దద్దమ్మలా తప్పుకోవాలన్నారు. కాంగ్రెస్‌ను ప్రజాక్షేత్రంలోనే నిలదీస్తారన్నారు. నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి మాటలు తెలంగాణ సమాజం తలదించుకునే విధంగా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి హోదాలో దిగజారుడు వ్యాఖ్యలు చేశారన్నారు. 50 ఏళ్ల రాజకీయంలో రేవంత్‌రెడ్డిలా మాట్లాడిన సీఎంను చూడలేదన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి, టెక్స్‌టైల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

సీఎంపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 5: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు సరికాదని కాంగ్రెస్ నాయకుడు రామచంద్రం అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డిపై మాట్లాడితే సహించబోమన్నారు. బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకోవాలని, లేకపోతే తమ చెప్పులతో తోలు ఊడే వరకు కొడుతామని హెచ్చరించారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని రామచంద్రం హెచ్చరించారు. నాయకులు నర్సయ్య, లక్ష్మారెడ్డి, లింగాగౌడ్, బాబు, సంతోష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, దేవయ్య, అంజయ్య, రఫీక్, బుచ్చాగౌడ్, రాంరెడ్డి, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: గంభీరావుపేటలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన బీఆర్‌ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని సోమవారం పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, పట్టణ అధ్యక్షుడు పాపగారి రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు రామచంద్రారెడ్డి, నాయకులు ఉన్నారు.



ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

డబుల్ ఇళ్ల పంపిణీపై రీ సర్వే చేయాలి



ఆందోళన చేస్తున్న గంభీరావుపేట మహిళలు

సిరిసిల్ల కలెక్టరేట్, ఫిబ్రవరి 5 : గంభీరావుపేట మండల కేంద్రంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీలో అవకతవకలు జరిగాయని, రీ సర్వే చేయించి అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలని మహిళలు కోరారు. సోమవారం కలెక్టరేట్‌కు తరలివచ్చి ఆందోళన చేపట్టారు. కలెక్టర్ అనురాగ్ జయంతితోపాటు అదనపు కలెక్టర్ పూజారి గౌతమికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బహుజన బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముద్రోకోల అంజనేయులు మాట్లాడుతూ గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రభుత్వం 272 డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించిందని, వాటిలో భూ నిర్వాసితులకు 29 అందజేసిందని తెలిపారు. మిగతా 206 డబుల్‌బెడ్‌రూం ఇళ్లను పంపిణీ చేసినట్లు చెప్పారు. పంపిణీలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఇంకా అందించకుండా పెండింగ్‌లో పెట్టిన 38 ఇళకు అర్హులను ఎంపిక చేసి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జంగిటి లక్ష్మీ, సోని, భాగ్యలక్ష్మీ, సాహితీ, దేవవ్వ, షాహేదా, పోశవ్వ, పుష్ప, భారతమ్మ, పార్వనా, వరలక్ష్మీ, గీత, సౌందర్య, రేవతి, యాదవ్వ, లక్ష్మీ, సూర ఎల్లవ్వ, గౌసియాబేగం, షేమీమ్, స్రవంతి, రజిత, చంద్, ప్రవీణ్, రాజు, సయ్యద్, కట్ట శ్రీనివాస్, క్రాంతి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

సిరిసిల్ల కలెక్టరేట్, ఫిబ్రవరి 5: మున్సిపాల్టీలతోపాటు గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ వేతనాలను అందించాలని, ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ జిల్లా కమిటీ అధ్వర్యంలో సోమవారం తెలంగాణ మున్సిపల్, గ్రామపంచాయతీ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్‌ల ఆధ్వర్యంలో వేరువేరుగా కార్మికులతో ధర్నాలు చేశారు. ఈ సందర్భంగా రాజమల్లు మాట్లాడుతూ సిరిసిల్ల, వేములవాడ మున్సిపాల్టీల్లో పని చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయడంతోపాటు కనీస వేతనాలను అమలు చేయాలన్నారు. అనేకసార్లు గత ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లినా పట్టించుకోలేదన్నారు. అధికారంలోకి వస్తే సమస్యలను పరిష్కరిస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొందని గుర్తు చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనాలను అమలు చేయాలన్నారు. అనంతరం కలెక్టరేట్ ఏవో రాంరెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

జిల్లాలోని గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలను చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ, సీఐటీయూ తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మల్యాల నర్సయ్య డిమాండ్ చేశారు. గ్రామాల్లో పని చేసే పంచాయతీ కార్మికులకు నెలల తరబడి వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు వారి కుటుంబాలను పోషించుకోలేక అప్పులు చేస్తూ ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. అనంతరం కలెక్టరేట్ ఏవో రాంరెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. సీఐటీయూ నాయకులు ఎల్లారెడ్డి, ఎలిగేటి రాజశేఖర్, సూరం పద్మ, అన్నల్‌దాస్ గణేష్, కాసారపు శంకర్, సుల్తాన్ నర్సయ్య, భారతి, విజయ, రాజయ్య అర్జున్, శ్రీనివాస్‌గ్రామపంచాయితీ నాయకులు లింగంపల్లి కృష్ణవేణి, పర్కోలు మల్లయ్య, బుర్ర శ్రీనివాస్, జెల్లి లక్ష్మణ్, నర్సయ్య, అంజయ్య రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నాచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు

జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాలి

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 5 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ధ్వంసం చేయడానికి కుట్రలు చేస్తోందని జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు అన్నారు. సోమవారం సిరిసిల్ల పట్టణం కార్మిక భవనంలో జరిగిన సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సదస్సును విజయవంతం చేయాలని కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ పార్లమెంట్‌లో వామపక్షాలు నాడు పోరాడి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సాధించుకున్నామన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 18న సిరిసిల్ల పట్టణం లహరి బ్యాంకెట్ హాల్‌లో జిల్లా స్థాయి సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్, సీపీఐ జాతీయ నాయకుడు చాడ వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యన్ బాలమల్లేష్ పాల్గొంటున్నారని పేర్కొన్నారు. సీపీఐ పట్టణ కార్యదర్శి పంతం రవి, నాయకుడు నల్ల చంద్రమౌళి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సుదర్శన్, కార్యదర్శి అంజన్న పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్, కార్యదర్శి పై ఫిర్యాదు

బోయినిపల్లి, ఫిబ్రవరి 5: బోయినపల్లి మండలం బూరుగుపల్లికి చెందిన పరికరాలను నిబంధనలకు విరుద్ధంగా అమ్ముకున్నారంటూ కలెక్టర్ అనురాగ్ జయంతికి గ్రామానికి చెందిన రామంచ బాబు సోమవారం ఫిర్యాదు చేశాడు. మాజీ సర్పంచ్, కార్యదర్శి ఇద్దరు కుమ్మకై పంచాయతీకి చెందిన తోపుడు బండి, బోరుపైపులు అమ్ముకున్నారని ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నాడు.

సిరిసిల్లలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళన

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 5: భువనగిరి జిల్లా హాస్టల్ విద్యార్థిని మరణానికి కారకులపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్‌కుమార్ డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని సంజీవయ్య విగ్రహం ఎదుట సోమవారం ఏబీవీపీ పట్టణ శాఖ అధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రంజిత్‌కుమార్ మాట్లాడుతూ భువనగిరి హాస్టల్‌లోకి ఆటోడ్రైవర్లు ఎలా ప్రవేశిస్తారని ప్రశ్నించారు. ఆటో డ్రైవర్ వార్డెన్ వసతి గృహాల్లోకి ఎలా అనుమతించారని, ఇది భద్రతా వైఫల్యమేనని అన్నారు. ఈ సంఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని అన్నారు. జిల్లా కన్వీనర్ నాగరాజు, ఎస్ఎఫ్‌డీ జిల్లా కన్వీనర్ రాజు, అమర్‌నాథ్ పాల్గొన్నారు.

వైపని, ఆసాములు, కార్మికులకు ఉపాధి కల్పించాలి

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 5: మరమగ్గాల కార్మికులు, వార్పిన్, వైపని, ఆసాములకు, అనుబంధ రంగాల కార్మికులకు ఉపాధి కల్పించాలని సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్ డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణం బీవైనగర్‌లోని సీఐటయూ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మరమగ్గాల కార్మికులు ఉపాధిని కోల్పోయి ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆసాముల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్, అశోక్, వార్పిన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రవి, ఉపాధ్యక్షుడు వెంకటేశం, వైపని వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సంపత్, చంద్రకాంత్, సురేష్, తిరుపతి పాల్గొన్నారు.